శ్రీ రమణ జ్యోతి
నవంబర్ 2018

Sri Ramana Jyothi
November 2018

ఈ సంచికలో ...

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 54వ ప్రవచనం | తాడివేటి సత్యనారాయణ | 3 |
| 2. | శ్రీదేవి కాలోత్తర జ్ఞానాచార విచార పటలము | ముదిగొండ వీరభద్రయ్య | 8 |
| 3. | శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు | కాట్రావులపల్లి సుబ్బలక్ష్మి | 15 |
| 4. | నామ రూపాలు | డా. వి. రామదాస్ మూర్తి | 18 |
| 5. | కొయ్యమొద్దు | అనువాదం: శ్రీవత్సన | 25 |
| 6. | **God is Everywhere, And Therefore, In You Too** | Dr. K. Subrahmanian | 30 |
| 7. | **Bhagavan Ramana: His Silent *Upadesa* (Part-2)** | Arthur Osborne | 34 |
| 8. | **Lord Ganesha- The Remover of Obstacles** | Sneha Choudhury | 40 |
| 9. | **Ramana and Natural Enlightenment** | Lex Hixon | 43 |

## Events in Sri Ramana Kendram in November

1. 9.00 am to 10.45 Satsang every Sunday
2. 3rd Sunday - Meditation
3. 22nd November - Kartika Deepam - 5.30 - 6.30 p.m.
4. 27th November - Punarvasu Satsang - 6.00 - 7.15 p.m.

శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్
(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)

**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# భూత, వర్తమాన భవిష్యత్ కాలములు

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 54వ ప్రవచనం (1-1-93)

తెలుగు అనువాదం: తాడిమేటి సత్యనారాయణ

దేశదేశాలలో నూతన సంవత్సరాన్ని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుకుంటూ ఆనందిస్తారు. ఇదొక ఆచారం. ఈ ఆచారం దేశాల మధ్య తేడా వుంటుంది. అట్లాగే సంప్రదాయాల మధ్య తేడా వుంది. ఇంగ్లీషు, తెలుగు, తమిళం, మొదలయిన భాషలు మాట్లాడే వారి మధ్య కూడ తేడాలున్నాయి. నూతన సంవత్సరమంతా సుఖసంతోషాలతో వుండాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు. గత సంవత్సరం కంటె కొత్త సంవత్సరం ఇంకా బాగుండాలని అందరి కోరిక. ఆ ఆకాంక్షతోనే ఒకరినొకరు పలకరించుకొంటారు. కాని సంపూర్ణ ఆనందదాయకమైన సంవత్సరమని, లేదా దానికి వ్యతిరేకమైన సంవత్సరమని ఏదీ లేదని మనకు తెలుసు.

ఒక సంవత్సరమంటే ఏమిటి? కాలాన్ని సంవత్సరమని, మాసమని, దినమని మానవుడే కదా నిర్ణయించాడు? ఇది సదుపాయానికే. జనవరి 15వ తేదీయని ఒకటున్నదా? ఒక సంప్రదాయం ప్రకారం దానిని ఆచరిస్తాము. ఉపయోగించు కొంటున్నాము. నిజంగా జనవరి అంటే ఏమిటో ప్రజలకు తెలియదు. ఒక మాసానికి పేరు అని మాత్రమే తెలుసును. కాలమును గురించి మనకున్న భావన గ్రామవాసులలో లేదు. మరి వారికి ఉన్నది, మనకి లేనిది ఏమిటి? మనం ప్రకృతి అని ఒకటుందని మరచాము. గ్రామస్థులు సూర్యుని, నక్షత్రాలను

బట్టి ఇప్పుడు సమయం ఎంత అయిందో చెబుతారు. మనం చేతి గడియారాన్ని చూస్తేనేగాని చెప్పలేము. నిజమైన కాలము ఇదే. పగటిపూటను రాత్రి పూటను గుర్తిస్తున్నాము. సూర్యోదయము, సూర్యాస్తమయం ప్రతిరోజు సహజంగా కనబడుతాయి. ఈ రెంటిని దృష్టిలో పెట్టుకొనే కాలాన్ని నిర్ణయించి చెబుతున్నాడు మనిషి. ఇందులో ఆశ్చర్యమేముంది? మొదట మానవుడు ఉదయం సూర్యుని చూసేవాడు. మధ్యాహ్నం ఎండ తీవ్రమైనదని, సూర్యుడు అస్తమించగానే చీకటి ప్రారంభమవు తుందని గ్రహించాడు. తిరిగి సూర్యోదయం అయిందని భావించాడు. ఇది ఎలాగ జరుగుతున్నదని ఆశ్చర్యపడ్డాడు. వందల సంవత్సరాలు మనిషి యొక్క దినచర్యలన్నీ వెలుతురు మీద ఆధారపడినవి. వెలుతురున్నపుడు పనులు జరిగేవి, లేనపుడు నిద్రించేవాడు. తదనంతరం మనకు సదుపాయాలు ఎక్కువై, నాగరికత అభివృద్ధి చెందిన పిదపే ఈ దినము పూర్తి చేసుకోవలసిన పనులేమిటని ఆలోచిస్తున్నాడు. ఈ సదుపాయాలు కొన్ని సంవత్సరాలకు పూర్వం లేవుకదా! మన దేశంలో ప్రాచీన యోగులు, ఋషులు సూర్యోదయం, అస్తమయం గురించి ఎంతో సుందరంగా వర్ణించి రచించారు, ఎందుకు? అదొక అద్భుతం. కాళరాత్రి, వెనువెంటనే సూర్యోదయం, తర్వాత మధ్యాహ్నం, వెంటనే అస్తమయం ఇదంతా మనకు మామూలే అన్న దృష్టి, కాని వందల సంవత్సరాలకు పూర్వం ప్రతిరోజు క్రొత్త రోజే. ఒక అద్భుతమైన దినము కనుక ఋషులు వెలుతురుకు దాని తర్వాత వచ్చే

చీకటికి మధ్య గల సమయాన్ని, అలాగే చీకటి తర్వాత వచ్చే వెలుతురు మధ్య సమయాన్ని సంధ్య అన్నారు. ఈ సంధ్యా సమయం దినములో రెండుమారులు వుంటుంది. ఈ రెండూ అద్భుతమయిన సమయాలు. ఈ సంధ్య వేళల్లో అన్ని మతస్థులు ప్రార్థనలు చేస్తారు.

మనిషి విద్యావంతుడయ్యాడు. గతంలో జరిగినవి ఎక్కడో లిఖితపూర్వకంగా ఉండాలని భావించాడు. విద్యనేర్చిన తర్వాత, గతం, వర్తమానం గురించి ఆలోచిస్తున్నాడు. అతనికి కాలం గురించిన అవగాహన వేరుగా వుంటుంది. ఒక గ్రామస్థుని ఇప్పుడు సమయం ఎంత అని అడిగితే 3 గం. 45 నిమిషాలని చెప్పడు. బదులుగా మూడు నాలుగు గంటల మధ్య వుండవచ్చు అని అంటాడు. కాలం గురించి నగరవాసులకున్న అవగాహన గ్రామస్థునికి వుండదు. అతడు కేవలం సూర్యచంద్రుల ఆధారంగా కాల నిర్ణయం చేస్తాడు. నాగరికులు ఖచ్చితమైన సమయాన్ని సూచిస్తారు.

ఒక సంఘటన జనవరి 1వ తేదీన జరిగిందని చెబుతాము. నిజానికి జనవరి ఒకటవ తేది అన్నది జీవితంలో ఉన్నదా? అది ఒక ఆచారం. ఒక రివాజు. ఆఫ్రికా దేశంలో ఎవరినైనా జనవరి ఒకటవ తేదిని గురించి అడిగితే తెలియదంటాడు. కారణం అక్కడ ఆచారం వేరుగా వుంటుంది. ప్రపంచమంతా ఒక మాసము అంటే 31 దినములు. ఇది చంద్రుని వృద్ధి, లేదా క్షీణతలను ఆధారం చేసుకొని గణించబడిన సమయం. గ్రామస్థుడు, ఈ రోజు పౌర్ణమి తర్వాత నాల్గవ రోజు, 6వ రోజు అంటాడు. లేదా అమావాస్య

తర్వాత 6వ రోజు అంటాడు. ఇది చంద్రుని చూసి చెబుతున్నాడు. అట్లాగే తిథి గురించి కూడా. ఏకాదశి ఎప్పుడు? ద్వాదశి ఎప్పుడు? పంచమి ఎపుడు? అని ప్రశ్నిస్తే కేవలం చంద్రుని స్థితిని బట్టి చెబుతారు. అట్లాగే నక్షత్రముల గురించి కూడా.

రామాయణ, మహాభారతములో ఎక్కడా తేదీలు కనబడవు. తేదీలు భారతీయ భావన కాదు. శ్రీరాముడు నవమినాడు జన్మించారు. వాల్మీకి మహర్షి ఫలానా తేదీ నాడు జన్మించాడని చెప్పలేదు. శ్రీరాముల వారు జన్మించింది నవమినాడు, పునర్వసు నక్షత్రము, చైత్రమాసం అని అంటారు. అంతేగాక ఫలానా ఋతువని కూడా చెబుతారు. కనుకనే గ్రామస్థులు తిథి, వార, నక్షత్రముల ఆధారంగా మాట్లాడుతారు. తేదీ అన్న భావం ఈ మధ్య కాలంలో వచ్చినది. ప్రతి సంవత్సరానికి ఒక పేరు తర్వాతి కాలంలో వచ్చింది. తర్వాత మీరు ఫలానా తిథినాడు రండి అనడం అలవాటయింది.

కనుక నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎందుకు? 1993 కేవలం ఒక సంవత్సర సంఖ్య. దానిని ఎక్కడా చూడలేము. క్రైస్తవ కేలండర్‌ను ఆధారం చేసుకొన్నది. మనకు ఇతర పద్ధతులు కూడా వున్నాయి. మన పంచాంగాలు వేరు. మనకు తెలుగు నూతన సంవత్సరం, తమిళ నూతన సంవత్సరం మొదలయినవి వున్నాయి.

సరే! ఇంతకీ కాలం అంటే ఏమిటి? కాలం అని ఒకటి ఉన్నదా? మనం భూత, వర్తమాన, భవిష్యత్ కాలాల గురించి మాట్లాడ తాము. వర్తమానం అంటే? ఆశ్చర్యం! ఇప్పుడే ఇక్కడే అని చెప్పిన

మరుక్షణమే అది భూతకాలం అయిపోతున్నది. కనుక వర్తమానం అని అసలు ఒకటి లేదు, మనం ఇది వర్తమానం అని చెప్పడానికి కాలం నిశ్చలంగా నిలబడి వుండదు. రెండు విషయాలు మనకు బాగా తెలుసు. ఒకటి భూతకాలం, రెండవది భవిష్యత్తు. అయిదు నిమిషాలకు ముందు జరిగిందేదో చెప్పమంటే జరిగినది చెబుతాము. అంటే మన ఎఱుక నుండి చెబుతాము. అంటే మన మనస్సులో ఏది పదిలంగా ముద్రించబడిందో దానినే చెప్పగలుగుతున్నాము. అట్లాగే ఒక సంఘటన జరిగితే అక్కడ సాక్షులుగా వున్న ఒక్కొక్కరూ వారు చూసిన దానిని ఒక్కొక్క రీతిలో చిత్రీకరిస్తారు. కనుక అందరినీ ప్రశ్నించిన తర్వాతనే అపుడు జరిగినదేమిటో ఒక నిర్ణయానికి రాగలరు. భూతకాలం మన మానసిక పరిస్థితిని బట్టి వివరించగలం.

ఇక భవిష్యత్తు అంటే? భవిష్యత్ అంటే ఏమిటో మనకు తెలియదు. భవిష్యత్ క్షణక్షణం గతమయిపోతోంది. అసలు ఈ కాలత్రయాలున్నాయా? కాలం మనతో మాట్లాడుతుందా? నిజానికి జీవితంలో ఫలానా తారీఖు, సమయం అంటూ ఏదీ లేదు.

మనం ఒకరితో సంభాషిస్తున్నప్పుడు సమయం ఎలాగ గడచి పోయిందో తెలుస్తుంది. ఇరువురి సంభాషణ అనంతరం ఎవరి దోవన వారు పోతారు. చాలా దగ్గరగా బాగా పరిచయమున్న స్నేహితులతో సంభాషిస్తే సమయం ఎంత పట్టిందో, ఎలాగ సాగిందో తెలియదు. ఎక్కువ పరిచయం లేని వ్యక్తితో సంభాషిస్తున్నప్పుడు నిమిషాలు యుగాలుగా గడుస్తాయి. ఇదంతా మనస్సు యొక్క ధోరణి బట్టి వుంటుంది. (సశేషం)

శ్రీ శంకర ప్రోక్త

# శ్రీదేవి కాలోత్తర జ్ఞానాచార విచార పటలము

**(శ్రీరమణుల వాగమృతధారా సహితము)**

- అనువాదం: ముదిగొండ వీరభద్రయ్య

(గత సంచిక తరువాయి)

59. అనాదియగు జ్ఞానమ్ము పుట్టుక లేనిది (హృత్) గుహావాసి,
నిష్కలంక, నిష్ప్రపంచ
నిరంజన, నిష్ ప్రతిమ, నిరీహ అదృశ్యమగ్రాహ్య
మచింత్యరూపి

60. సనాతనుడు శాశ్వతుడునగు బ్రహ్మము నేనని, ధ్యానించవలె
ననుక్షణమును
అట్టి నిశ్చల భావకుడు బ్రహ్మయేయగు నమృతత్వము
నొందు

61. మోక్ష సిద్ధికిట్లు జ్ఞానకథనానంతరమో పార్వతీ సతీ!
నే చెప్పబోయెడి ఆచార విధానమ్ము శ్రద్ధగా వినుము.

62. స్నానజపపూజాహోమాదులు సాధనములు కావు వానికి
అగ్నికార్యాది విధులు గూడ నతని కుండవో మహేశ్వరి

63. నియమాదులు, క్షేత్రవిధులు, అర్చన పితృ కార్యాదులు
తీర్థయాత్రా వ్రతాదులుండవు వానికి.

64. ధర్మాధర్మ ఫలముండ దాతనికి, లోకమనుసరించు తిథి
ప్రకార కార్యములుండవతనికి.

**65. కర్మ బంధ హేతువగుటచే, సంకల్ప వికల్ప కుల ధర్మ సమయాచారాదు లెవ్వియు నుండవతనికి.**

**66. పాతాళ రసాయనాదుల దర్శించుటాది సిద్ధులను ప్రదర్శింప గల్గినను వాని గ్రహింపరాదు సాధకుడు.**

- ఆత్మజ్ఞానంతో బాటు సిద్ధులూ కలుగవచ్చు, లేకనూ పోవచ్చు. ఆత్మానుభూతి పూర్వం వానిని కోరియున్నతనికి, ఆత్మసిద్ధి తర్వాత అవి స్ఫురించవచ్చు. అట్టివేవీ కోరకనే కేవలం ఆత్మానుభవమే అభిలషించేవారున్నారు. వారట్టి శక్తులను ప్రదర్శించరు.

- ఆత్మజ్ఞానం కలిగిన తర్వాత గూడ, సిద్ధులకై యత్నించడం, సాధించడం ఉంది. కాని అట్టివి పరప్రయోజనాన్నర్థించినవి, అంటే ఒరుల మేలునకుపయోగించేవి.

- నిత్యమూ, అత్యంత పరిచితమూ, అయినది ఆత్మ. సిద్ధులు విజాతీయులు. ఒకటి ప్రయత్న సాధ్యం, రెండవది కాదు.

- సిద్ధులు మనస్సు వాంఛించేవి. వానిని సవ్యవసాయులుగనే ఉంచవలె. మనస్సు నశిస్తేగాని, ఆత్మ సిద్ధించదు. అహంకారం ఉంటేనే సిద్ధులు వ్యక్తమౌతాయి. అహంకారముంటేనే పరులు గోచరిస్తారు. అదిలేకుంటే వారూ కనిపించరు. అహమికకు అతీతమైనది ఆత్మ, అహమిక నష్టమైన తర్వాతనే సిద్ధించేది. అహమును తొలగిస్తే, ఎవనికీ ఒరులు తెలియరాదు. ఇట్టి ప్రశ్నకు తావూ లేదు. ఆత్మజ్ఞునికి సిద్ధులతో పనియేమి?

67. జీవబంధ కారకములివి యన్నియు అధోమార్గ ప్రదాయకములు
చిద్రూప ప్రాప్తి వినా వీనిచే పరాముక్తి ప్రాప్తించదు.

68. విశేష మెద్దానిచేత మరలకుండ సర్వావస్థల చేయవలె యోగసాధన
కౌతుకముచే చేయు క్షేత్ర పూజల సందేహాదుల త్యజియింపగా
వలె.

69. క్రిమికీటక పక్షి వృక్షాది జీవుల నశింపజేయని
బుధుడె పరమార్థ సాధకుడు

70. వేర్లను పెకలించవద్దు, ఆకుల త్రెంపవద్దు
భూతముల పీడించరాదు, పువ్వుల కోయరాదు.

71. స్వయముగ నేలరాలిన పూలతోడనె చేయవలె శివపూజను
మారణోచ్చాటన విద్వేషన స్తంభనలు చేయరాదు.

(మారణం = మంత్రాలతో నాశనం చేయడం.

ఉచ్చాటనం = పిశాచాదులను అవి ఉన్నచోటునుండి తోలేయడం. శత్రువు ఒక చోట నిలువకుండా చేసే అభిచారం.

విద్వేషనం = మిత్రులలో పరస్పరం విద్వేషం కలుగజేయడం.

స్తంభనం = మనస్సుని స్తంభింపజేయడం)

- శ్రీ భగవాన్ వారిని 'దేవీకాలోత్తరం' చదివారా? అని అడిగారు. దానిలో అభిచార ప్రయోగాల ఖండనం ఉంది. దానివల్ల చివరకు స్వవినాశమే సమకూడుతుంది. ఆత్మహత్యకు కూడ దారితీస్తుంది. అవిద్యయే చెడుగు; అది చాలనట్లు దానికి తోడుగ అభిచారం కూడ కావలెనా?

ప్రశ్న: - ఆ ప్రయోగాల బారిన పడిన వానికేదైనా ప్రతిక్రియ ఉన్నదా?

మహర్షి: - భక్తియే.

- ... నిందచే నిందను, ఘాతచే ఘాతను అడ్డగించలేము. ఓర్చుకో. ఓర్పు, నొచ్చినతనికి శాంతినిస్తుంది. నొప్పించినాతనికి ఆపులేని అశాంతిని గల్పించి, తన తప్పు నొప్పుకొని తానొప్పించి నతని క్షమనర్థించే వరకూ వదలదు. ఈ దేశంలో చిరకాలంగా ఉత్తమోత్తమ యతులలో గూడ అభిచార అభ్యసనం ఉండింది. దారుకావన ఋషులు సాక్షాత్ శివునిపైనే యిట్టి ప్రయోగం చేశారని ఉంది.

- దైవమును వెలివస్తువులగు పుష్పాదులచే పూజించుట వట్టి ప్రయాస. ఒకే ఒక పూవు నీ హృదయము; శివుని పాదముల నర్పించి, శాంతిని భజింపుము. ఇంత సులభోపాయమును తెలియక ఊరక పరిభ్రమించుటలా! అంత అజ్ఞానమా! అంత బాధయా!

- (పూలను త్రెంచడమూ జీవహింసే. పూలతో పూజించాలనే అనుకొంటే కిందరాలిన పూలతోటే పూజించవచ్చు. కాని జ్ఞానమార్గానుసారి ఈ పుష్పార్చన విషయికంగా తెలిసికోవాల్సిన విషయాన్ని భగవాన్ శ్రీరమణులు పైవిధంగా తెలిపారు.)

**72. జ్వర, భూతగ్రహావేశవశ్యాకర్షణ మోహపెట్టుటాది**
**క్షుద్ర కర్మలు చేయరాదు - రాయీ కలపల పూజింపరాదు.**
**(కాష్ఠ పాషాణ పూజనము కూడదు.)**

- ఆత్మ ఉందని ఒప్పుకొంటావు. ప్రతీకను చూసి ఆత్మ ఇది అంటావా? ప్రాయశః దేహాన్ని నీవు ఆత్మయనుకుంటావేమో? కాని నీ గాఢనిద్రను గుర్తుంచుకో. అప్పుడూ నీవున్నావు. అక్కడ నీ ప్రతీక ఎట్టిది? కాబట్టి ప్రతీక లేకనే ఆత్మానుభవం కలుగవచ్చు.

- (నాకు రూపం లేదంటాను) మంచిదే. నీకు నిద్రలోకూడ రూపులేదు. కాని మేల్కొన్నస్థితిలో ఏదో ఒకరూపంగా నిన్నునీవు నిరూపించుకొంటావా? లేదా? నిజంగా నీ స్థితి ఏదో చూడు. నిజస్థితికి ఆకారం లేదని విచారం వల్ల తెలుస్తుంది. నీజ్ఞానం వల్ల ఆత్మ నిరాకారమని అర్థం చేసికుంటే ఆపాటి జ్ఞానం దైవానికి గూడ పంచి ఆయనకూడ నిరాకారియేయని మన్నించరాదా?

**73. క్షేత్ర దేవతలకైన ముద్రల, యజ్ఞముల**
**కృతక వాసనల గూడ వర్జించి**
**సర్వవ్యాపక జ్ఞాన మాశ్రయించగా వలె.**

**74. సమత్వ విగతరాగత్వ సుఖదుఃఖ సమత్వం**
**శత్రు మిత్ర సమదృష్టి, మృత్ కాంచన సమదృష్టి**
**(ఉండవలె)**

- సుఖదుఃఖాలు మనోవైఖరులు. మన సహజస్వభావం ఆనందం. కాని మనం ఆత్మను మఱచిపోయాము. దేహాన్నో, మనస్సునో ఆత్మయని భ్రమ చెందుతున్నాము. ఆ మిథ్యాన్వయమే అన్ని అనర్థాలకూ మూలం. ఏమి చేయడం? వాసనలు చిరంతనంగా, బహుజన్మలుగా వస్తున్నవి. అందుచేత అవి బలపడ్డవి. సహజస్థితి, అంటే ఆనందం, నిలద్రొక్కుకోవలెనంటే ఆ వాసనలు పోవలె.

- స్నేహం, దయ, సంతోషం వంటివి జ్ఞానికి సహజమౌతాయి. మంచివారిపట్ల ఆప్యాయత, నిస్సహాయుల పట్ల దయా, మంచి పనులు చేయటంలో ఆనందమూ, దుష్టులపట్ల క్షమా, ఇవన్నీ జ్ఞానికి సహజలక్షణాలు.

(పతంజలి యోగసూత్రాలు 1:37) జ్ఞానులకు సత్యమేమిటో తెలుసు కాబట్టి వాళ్ళు అన్ని అవస్థలలో, పరిస్థితులలో ఒకే విధంగా ఉంటారు.

**75.** **నిర్మముడు నిరీహుడు ఆత్మారాముడగు యోగి**
**ఇంద్రియార్థాభిలాష కలిగి ఉండడెపుడును.**

**76.** **నిందా ప్రశంసల సమస్థితి, సర్వజీవ సమత**
**ఆత్మవదితరములను సమదృష్టి - ఉండవలె.**

**77.** **వివాదముల ప్రాపంచిక గోష్ఠుల కలహముల విసర్జించవలె**
**శాస్త్ర గోష్ఠుల, కుభాషిత, సుభాషితముల - విడువగా వలె.**

**78.** **మెలిమెల్లిగా ఈర్ష్యాలోభ దంభముల**
**రాగ మాత్సర్య కామ క్రోధ శోకముల**
**సర్వము త్యజించగా వలె.**

**79.** **సర్వద్వంద్వ వినిర్ముక్తుడైన నిరంతర జన వర్జితుడైన**
**శరీరమందె సర్వజ్ఞుడయి ప్రకాశించు నతడు.**

**80.** **జ్ఞానము చేతనే మోక్షము కలుగు**
**సిద్ధులు నిరర్థకములు ఐనను సాధకులు**
**కోరుదురు భోగముల, కోరుదురు సిద్ధుల**

81. అణిమాది గుణలబ్ధి కలిగినను కలుగకున్నను
నిర్మలుడగు నీశ్వరుని పొందు దేహి

82. పంచ భూతాత్మకము దేహము, అచటనే ఉండు శివుడు
శివుని నుంచి అవని దాక నీ లోకమంత శివాత్మకమె.

83&84. ఇట్టి జ్ఞాని జూచి ఏ నరులు మనోవాక్కర్మల చేత
గంధ ఫల పుష్ప ధూప స్నాన వస్త్ర భోజనము లర్పింతురో
ఓ దేవి! ముముక్షులగు వారలె ముక్తులగుదురు
స్తోత్రపరులు పుణ్యముల, నిందాపరులు పాపముల -
పొందుదురు.

85. జ్ఞానమన నెద్ది? ఆచరణ మెట్లు ఏతత్సర్వమ్ము చెప్పితినో
వరారోహ
ఇది యంతయు కాలజ్ఞానమ్ము మరి ఇతరము
వినదలతువా.

÷ శ్రీరమణార్పణమస్తు ÷ (సమాప్తం)

ఒక మనిషి రకరకాల పాత్రల్లో నటిస్తున్నా, అతను చేసేవన్నీ ఆ పాత్రను బట్టే ఉంటాయి.

ఉదా: రాజు, సేవకుడు మొదలగునవి. అలా చేయడం వల్ల అతని స్వభావం యేమీ తరగలేదు, పెరగలేదు, మారలేదు. అసలు తాను ఎవరనే స్ఫురణ ఒక్క క్షణం కూడా పోదు. జీవితంలో మనం ఇదే స్ఫురణలో వుండాలి. -మహర్షి

# రమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు
# కీరైపాటి

వ్యక్తి తాను సంపాదించిన సంపాదనతో తాత్కాలికంగా మాత్రమే సుఖంగా ఉంటాడు. దుఃఖం లేని స్థితిని పొందాలంటే ప్రతి వ్యక్తి ఆత్మానందాన్ని పొందవలసిందే. "వ్యక్తి యొక్క గమ్యం చివరికి ఆత్మసాక్షాత్కారమే. ఇది ఆత్మవిచార అభ్యాసం ద్వారా మాత్రమే సులభంగా పొందవచ్చని బోధించిన భగవాన్ రమణమహర్షి యొక్క భక్తురాలు కీరైపాటి. ఒక్కరోజు కూడ క్రమం తప్పకుండా ప్రతిదినమూ ఆకుకూరలతో వండిన ఆహారాన్ని భగవాన్ వద్దకు తెచ్చి స్వయంగా ఆమే తినిపించేవారు. అందుకే అందరూ ఆమెను 'ఆకుకూరల అవ్వా' అని పిలిచేవారు. కీరైపాటి అంటే ఆకుకూరల అవ్వ అని అర్థం. భగవాన్ అంటే ఆమెకు విపరీతమైన భక్తి. అందుకే ఆమె మహర్షికి ఆహారం తినిపించేటప్పుడు ఆయనలో సమస్త జీవకోటిలోను నిండివున్న భగవంతుడికి తినిపిస్తున్నట్లు అనుభూతి చెందేవారు.

భగవాన్ ఆశ్రమంలో శంకరమ్మాళ్, శాంతమ్మాళ్, సుబ్బలక్ష్మి అమ్మాళ్, సంపూర్ణమ్మాళ్, లోకమ్మాళ్ వంటి ఎందరో స్త్రీలు భగవాన్ పట్ల పూర్తిగా శరణాగతి చెంది వంటచేసేవారు. అందుకే ఆ వంట చాలా రుచిగా వుండేదని అందరూ అనుకుంటుండేవారు. వంటవారితోటి భగవాన్ అనుబంధం చాలా ప్రేమతో కూడి ఉండేది. వారితో ఒక మిత్రుని వలె మెలుగుతూ కలిసిమెలిసి

వుంటూనే ఆధ్యాత్మిక బోధన చేసేవారు. భగవాన్‌తో కలిసి వంటగదిలో పనిచేయడం అంటే కేవలం వంట చెయ్యడం మాత్రమే కాదు, ఒక విధమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందడమేనని వంటవాళ్ళు అనుకుంటారు.

కాలక్రమంలో ఆశ్రమంలో మంచి వంట వసతులు ఏర్పడినా కొంతమంది మాత్రం వృద్ధులైనా చివరివరకూ ప్రతిరోజూ క్రమం తప్పక తామే స్వయంగా ఆహారం వండి భగవాన్ వద్దకు తెచ్చి తినిపించేవారు. అలాంటి వాళ్ళలో కీరైపాటి ఒకరు.

తిరువణ్ణామలైలోని అరుణగిరిపై ఒక ఆలయం ఉండేది. దాని పేరు 'గుహై నమశ్శివాయ'. ఆ ఆలయమండపంలో ఒక అవ్వ నివసిస్తుండేది. ఆమే కాలక్రమంలో కీరైపాటిగా ఖ్యాతి చెందారు. మొదట్లో ఆమె అప్పుడప్పుడు అరుణాచలేశ్వ రాలయంలో ఉండే భగవాన్ రమణమహర్షిని దర్శించు కుంటుండేవారు. తరువాత్తరువాత క్రమం తప్పక భగవానుని దర్శించుకునేవారు. అంటే 1899 నుంచీ ఆ సయమంలో భగవాన్ విరూపాక్ష గుహలో ఉండేవారు. ఆమె ప్రతిదినమూ విరూపాక్ష గుహకు వచ్చి భగవాన్‌కు ఆహారాన్ని తినిపించేవారు.

సూర్యోదయానికి పూర్వమే కొండమీదికి వెళ్ళి అక్కడ అడివినంతా గాలించి మంచి ఆకుకూరలను వెదకి తన నివాసానికి తెచ్చి శుభ్రం చేసేవారు. వాటిని రుచికరంగా తయారు చేసి భగవాన్ వద్దకు తెచ్చి స్వయంగా ఆమే తినిపించేవారు. ఎప్పుడైనా ఆకుకూరలు దొరక్కపోతే విపరీతంగా బాధపడేవారు.

అలాంటప్పుడు భగవానే స్వయంగా చింతచెట్టు ఎక్కి చింత చిగురు కోసి తెచ్చి ఆమెకు ఇచ్చి ఆమె బాధను మరిపించేవారు. అంతేగాక భగవాన్ అప్పుడప్పుడు ఆమె నివాసానికి వెళ్ళి కాయకూరలను, ఆకుకూరలను తరుగుటకు ఆమెకు వంట పనిలో సహాయం చేసేవారు. అలా వంటపనిలో సహాయం చేస్తూనే ఆమెకు ఆత్మ జ్ఞానాన్ని బోధించేవారు.

ఆమె రోజూ ఊరి లోపలికి వెళ్ళి ప్రతి ఇంట బిచ్చమడిగి ఆహారపదార్థాలను తెచ్చి వాటిని వండి భగవాన్‌కు తెచ్చేవారు. అప్పుడప్పుడు ప్రత్యేకంగా పిండీ, పప్పు కలిపి చాలా రుచిగా జావ తయారుచేసి ఇచ్చేవారు. అవి ఇచ్చేటప్పుడు, ఆ పదార్థాలు ఇచ్చిన పుణ్యాత్ముల గురించి తలచుకుంటూ వారి గురించి భగవాన్‌కు విశదపరుస్తూ తినిపించేవారు.

ఒకరోజు అర్ధరాత్రి ఆమె ఇంటిలోకి ఒక దొంగ చొరబడి ఇంట్లోని వస్తువులను దొంగలించబోతే వెంటనే ఆమె మేల్కొని పెద్దగా "అణ్ణామలై స్వామీ! దొంగ దొంగ" అంటూ అరిచేసరికి ఆ కేక స్కందాశ్రమంలో వున్న భగవాన్‌కి వినబడింది. అంతే భగవాన్ వెంటనే "ఇదిగో వస్తున్నా ఎవడువాడు" అని గట్టిగా అరుస్తూ గబగబా పరిగెత్తుకుంటూ వచ్చేసరికే ఆ దొంగ పారిపోయాడు. అంతటి భక్తిభావాలను హృదయంలో ప్రతిష్ఠించు కుంది కాబట్టే ఆమే ఆశ్రమంలోని 'గోలక్ష్మి'గా మళ్ళీ జన్మించిందని అందరి నమ్మకము.

(ఆధారం: శ్రీరమణమహర్షితో ముఖాముఖి, శ్రీరమణపెరియ పురాణం)

- శ్రీమతికాత్రావులపల్లి సుబ్బలక్ష్మి

# నామ రూపాలు

(మౌంటెన్ పాత్ (జనవరి-మార్చి 2013) సంపుటి-50, సంచిక-1 లో 'నామ అన్డ్ రూప' అన్న శీర్షికతో డా. జాన్‌గ్రైమ్స్ రచించిన 'కీవర్డ్' నుండి ఎన్నుకొనబడిన భాగాల అనువాదం)

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

నిజంగా చెప్పాలంటే, దేవుడికి నామం లేదు, రూపం లేదు. కాని, విచిత్రంగా ఉపనిషత్తులు 'ఆ పేరు బ్రహ్మన్' అని చెబుతున్నాయి. నామ, రూపాలు భ్రమ కలిగించేవని అనుకోవచ్చుగాని, అంత మాత్రం చేత వాటికి ఏ ఉపయోగాలు లేవనడానికి వీలు లేదు.

ఈ విషయం లోతుగా గమనిస్తే వివరాలు తెలుస్తాయి. మానవుని కళ్ళల్లో 'రాడ్లు', 'కోన్లు' అనబడే కణాలు వుంటాయి. అవి కొన్ని వేర్వేరు తరంగ దైర్ఘ్యాలకు (వేవ్ లెంగ్త్స్) సంబంధించిన వివిధ వర్ణాలను చూడడానికి ఉపయోగపడతాయి. అలాగే, చెవులు, ముక్కు, నోరు, చర్మం కొన్ని నిర్ణీతమైన ఉపయోగాల కోసం ఉద్దేశింపబడ్డాయి. 'క్వాంటమ్' భౌతిక శాస్త్రజ్ఞులు ఈ భౌతిక విశ్వం ప్రధానంగా ఖాళీ స్థలంతోను, ఇంకా అమితవేగంగా భ్రమిస్తున్న యాటమ్, ప్రోటాన్, న్యూట్రాన్ మొదలగు వాటిని కలిగిన స్థూల ద్రవ్యం (మేటర్)తోను నిండి వుంటుందని చెబుతారు. ఈ మూలపదార్థాలు వివిధ వేగాలతో కదిలే శక్తి కణాలు. మానవుని జ్ఞానేంద్రియాలు కొన్ని పరిమితమైన ప్రత్యేక వేవ్‌లెంగ్త్ సంబంధిత 'ఫ్రీక్వెన్సీ'ల పరిధిలో మాత్రమే పని చేయ గలుగుతాయి. అందుకే ఈ శక్తి కణాలు కొండలు, చెట్లు,

జంతువులు ఇతర అనేక భౌతిక వస్తువుల రూపాలలో మనకు కనిపిస్తాయి. అంటే కంప్యూటర్ 'సున్న', 'ఒకటి' వరుసలను తెరపై అక్షరాలు, చిత్రాల రూపంలో కనిపింప జేయడం లాంటిదన్న మాట.

విశ్వంలో ఎదురయ్యే అతి విస్తృతమైన విద్యుదయస్కాంత వర్ణపటంలోని అతి పరిమితమైన ఫ్రీక్వెన్సీలకు ప్రతిస్పందించ గల శక్తి మాత్రమే మన కళ్ళకు ఉంటుంది. అలా ఉన్నదాన్ని మనకు 'అగుపడే వెలుగు' అని అంటారు. వెలుగుపటంలో కొన్ని నిర్ణీత తరంగ దైర్ఘ్యాల పరిధిలో ఉన్నవాటిని ఒక ప్రత్యేక వర్ణం (రంగు)గా కళ్ళు గుర్తిస్తాయి. వర్ణపటంలో ఎక్కువ దీర్ఘమైన తరంగాలున్న చివరి భాగానికి సంబంధించిన వెలుతురు ఎర్ర రంగులో ఉన్నట్లు కన్ను గుర్తిస్తుంది. అదే తక్కువ దీర్ఘమైన తరంగాలున్న పటం యొక్క చివరిభాగాన ఉన్న రంగు ఊదా రంగుగా గుర్తించబడుతుంది.

సాంకేతిక పరిభాషలో వెలుతురు ఏదో ఒక రంగులో ఉందనడం తప్పుగా భావించబడుతుంది. వెలుగు అంటే ఒక నిర్ణీత తరంగ దైర్ఘ్యం లేదా దైర్ఘ్యాల మిశ్రమం మాత్రమే. దానంతటగా వెలుగుకు ఏ రంగూ ఉండదు. ఏదైనా వస్తువు నుండి వెలుగు ప్రసరించినప్పుడు, లేదా దానిమీద పడిన వెలుగు మన కంటిపై పరావర్తనం చెందినప్పుడు ఆ వస్తువు మనకు ఒక రంగులో ఉన్నట్లు తెలుస్తుంది. ఆ తరంగ దైర్ఘ్యాన్ని గురించి మన కన్ను-మెదడు మధ్య జరిగే విశ్లేషణే దానికి కారణం. అంటే, రంగు అన్నది కన్ను-మెదడు వ్యవస్థ యొక్క దేహధర్మశాస్త్ర, లేదా

మానసిక తత్వశాస్త్ర సంబంధిత ప్రతిచర్య ఫలితమే. కాని వెలుగు వల్ల కాదన్నమాట. ఈ నేపథ్యంలో మనం వాడే పేర్లు, తలచుకునే రూపాలు, యథార్థానికి మూలమైనవేనా లేదా జ్ఞానేంద్రియాలు మనకు అందించే విషయ జ్ఞానం ఆధారంగా అశాస్త్రీయంగా గమనించబడేవి మాత్రమేనా అని ఆలోచించవలసి వుంది.

నీవు ఎవరు? అసలు నీ నిజమైన పేరు ఏమిటి? భగవాన్ "ఆవరించివున్న పరిసరాలు, కాలం, వస్తువులు, అన్నీ నాలోనే ఉన్నాయి. నేనుగాక అవి స్వతంత్రంగా ఎలాగ మనగలవు? అవి మారవచ్చు. కాని ఎప్పుడూ మారని 'అదే' నేను. వస్తువులను పేర్లు, రూపాల ఆధారంగా వాటిని వేర్వేరు విధాలుగా భావించ వచ్చునుగాని ప్రతి ఒక్కరి పేరు ఒకటే - అది 'నేను' అనబడేది మాత్రమే. అదే ఒక ప్రాంతానికి కూడ వర్తిస్తుంది. నేను శరీరంగా గుర్తింపబడుచున్నంత కాలం, ఒక ప్రాంతం కూడ అలాగే ప్రత్యేకంగా పరిగణింపబడుతుంది. లేకుంటే అలాగ జరగదు. నేను ఈ శరీరానినా? శరీరం తనను 'నేను' అని ప్రకటిస్తుందా? ఖచ్చితంగా అవన్నీ నాలోనే ఉన్నాయి" అని అంటారు. అలాగే, భగవాన్ అంటారు, "ప్రపంచంగా పరిగణింపబడే ఈ నామ, రూపాలు ఎప్పుడూ మారుతూ, నశిస్తూ ఉంటాయి. అందుకే వాటిని 'మిథ్య' అంటారు. ఆత్మను కూడ పరిమితం చేసి దానిని ఈ నామరూపాలుగా భావించడం కూడ 'మిథ్య'యే. అంతటిని, అన్నింటిని 'ఆత్మ'గా భావించడం సత్యం."

సంస్కృత గ్రంథాల ప్రకారం వ్యక్తికి నామకరణం చేయడం జన్మ సంస్కారాలలో ఒక పవిత్రమైన భాగం. వ్యక్తి పేరును బట్టి

అతనిని గుర్తించడం జరుగుతుంది. అది ఒక లక్ష్యాన్ని చేరే మార్గం. ఎందుకంటే మార్గంలోనే లక్ష్యం కూడ ఉంది. పేరును గురించిన ఎఱుక వ్యక్తి ఎఱుకకు దారితీస్తుంది. ఒకరి ఆలోచనలను బట్టి వారు అది అవుతారు. మంటలో ఉంచబడిన కట్టెముక్క త్వరగానో లేదా ఆలస్యంగానో మారి మంటలో కలుస్తుంది. అలాగే, భగవన్నామంలో పూర్తిగా నిమగ్నమైన మనసు ఆఖరుకు దైవికమైనదిగా మారుతుంది. నామం ద్వారా జీవుడు శివుడౌతాడు. బ్రహ్మన్ నామాన్ని ధ్యానం చేయమని ఛాందోగ్యోపనిషత్తు చెబుతుంది.

అంతేగాకుండ, మనం ఒక చెట్టు యొక్క రూపాన్ని కూడ ఆలోచనలోనికి తెచ్చుకోకుండ 'చెట్టు' అన్న పదాన్ని గురించి ఆలోచించగలమా? నామానికీ, అది తెలియజేసే, లేదా, వర్ణించే రూపానికీ అతిసన్నిహితమైన సంబంధం ఉంటుంది. భగవంతునికి పలు నామాలు, రూపాలు ఉంటాయి. వాటిలో కొన్ని దేవుని భౌతిక రూపం, కొన్ని అతని/ఆమె స్వభావ గుణాలు, బిరుదులు, చిహ్నాలు, లేదా వాహనం, ధ్వజం, ప్రతాపాలు, లేదా జీవిత చరిత్ర మొదలైనవిగా ఉంటాయి. అంటే, ఒక విధంగా చెప్పాలంటే అవి ఆయనను/ఆమెను ఆహ్వానించడానికి (పిలవడానికి) ఉపయోగ పడే సాధనం అన్నమాట. ప్రత్యక్షంగా ఉండే విశ్వం పేర్లు, రూపాల సమ్మిశ్రమం తప్ప మరేమీ కాదు. అంటే, అగుపడని కేవల సత్యాన్ని గురించిన సంబంధ, బాంధవ్యాన్ని తెలుపడానికి అవి ఉపయోగపడతాయి. ప్రతి యొక్క దేవ, దేవతల పేరు, వారికి సంబంధించిన ప్రధాన అంశాలను పేర్కొని ఆరాధన, ఆవాహనల కోసం ఉద్దేశించబడింది.

పాఠశాలల్లోని విద్యార్థులలో, తమ దేశం, ఇతర ప్రపంచ దేశాలను గురించిన భౌతిక స్వరూపం యొక్క అవగాహన కలిగించేందుకు చిత్రపటాలను వాడతారు. వివిధ పట్టణాలు, రాష్ట్రాలు, దేశాలు, నదులు, పర్వతాల పేర్లు, వాటి ఉనికి, గుర్తించే మార్గాలు, అవి తెలియబరుస్తాయి. కాలంతో బాటు పరిణతి చెందే క్రమంలో దేశవైభవాలు, భౌతిక రూపాల వివరాలు మొదలైనవి విద్యార్థులకు తెలియవస్తాయి. అయితే, ఆ చిత్రపటాలు ఆయా వివరాలను తెలుపుతాయి గాని అక్కడికి నిజంగా వెళ్ళము. భౌతికంగా అనుభవించడానికి పనికిరావు. అక్కడికి వెళ్ళే మార్గాన్ని మాత్రం సూచిస్తాయి.

నామ, రూపాలు సాంకేతిక చిహ్నాలు. అన్ని లక్షణాలను గుర్తించే మార్గాన్ని అవి తెలియజేస్తాయి. అంతే, కనిపించని దానిని గురించి తెలియజెప్పే సాధనాలు. ఆ మాట కొస్తే, వ్యక్తి యొక్క మొత్తం విషయజ్ఞానం, బాహ్య ప్రపంచంతో సంబంధాలు, అంతరమైన మానసిక ప్రపంచం. జీవితంలోని అన్ని అంశాలు కూడ అలాంటి చిహ్నాల మీదే ఆధారపడివుంటాయి. భాష కూడ వాటి మీదే ఆధారపడి వుంటుంది. “మనసు బాహ్యంగా సంచరించడానికి అలవాటు పడివుంటుంది. దానిని అదుపు చేసి, లోదృష్టిని కలుగజేయాలి. నామాలు, రూపాలతో మెదలడానికి అది ఇష్ట పడుతుంది. ఎందుకంటే బాహ్య వస్తువులు అన్నింటికీ నామ, రూపాలు ఉంటాయి. ఆ లక్షణాన్ని మాన్పించి అంతరంలో స్థిరంగా ఉండేలాగ ప్రయత్నం చేయాలి. విగ్రహాలు, మంత్రాలు, యంత్రాలు మనసు యొక్క ధ్యాసను లోదిక్కులో కేంద్రీకరించ

డానికి ఉద్దేశించబడ్డాయి. అలాంటప్పుడు ఆ ప్రవర్తనతో ఉన్నత స్థితిని చేర్చడానికి యాంత్రికంగా దోహదపడుతుంది'' అని మహర్షి అన్నారు.

ఈ ప్రపంచంలోని ప్రతి వస్తువు - చేతన, అచేతనమైనవి అన్నీ ఆ ఏకైక కేవల సత్యం యొక్క రూపాలే. ఈ మౌలిక సత్యాన్ని గ్రహించి అనుభవంలోనికి తెచ్చుకోవడమే జీవితం యొక్క యథార్థ లక్ష్యం. భగవాన్ రమణులు, ''శంకరాచార్యులు కూడ ఈ ప్రపంచం బ్రహ్మన్ లేదా 'ఆత్మ' అన్నారు. కాని ఆయన ప్రపంచం నామ, రూపాలకు మాత్రమే పరిమితమై ఉందనడానిపై అభ్యంతరం తెలిపారు. బ్రహ్మన్ కాకుండ ప్రపంచంలో మరిదేనికీ ఉనికి లేదని మాత్రం చెప్పారు'' అని అన్నారు.

మానవులకు కొన్ని పరిమితులు ఉంటాయి. ప్రతి ఒక్కరూ భగవంతునిని భావాతీతమైన, ఉత్కృష్ట రూపంలో ధ్యానించలేరు. ధ్యానం చేస్తున్న సమయంలో మనసును నిరాటంకంగా భగవంతుని వైపు మరల్చడానికి చిహ్నాలు ఎంతో సహాయకారిగా ఉంటాయి. ఏదో విధంగా సంయుక్త రూపమన్న భావన నుండి ఏ అడ్డంకి లేని ఏకైక సంపూర్ణ స్థితి వైపు మనసును మళ్ళించాలి. భగవంతుడు సర్వాంతర్యామి అన్నది నిజం కావచ్చు; కాని ఆరాధనకు సంబంధించిన విషయంలో భగవంతునిని ఒక నిర్దేశిత రూపంలో భావించడం జరుగుతుంది. ఆ విధంగా భగవంతుడిని ఒక రూపం, లేదా బహు రూపాలలో భావించడం విరుద్ధమైనది కాదు. భగవంతుడు మానవరూపాన్ని ధరించినప్పుడు, అలాగ దిగిరావడమన్నది ఏ విధంగాను ఒక కళంకం కానేరదు. ప్రేమతో

ఒక తల్లి బిడ్డను ఎత్తుకొనడానికి క్రిందకు వంగితే, బిడ్డకు నమస్కరించినట్లు కాదు. అది దీవెనగా పరిగణింపబడుతుందే కాని లొంగిపోయినట్లు కాదు. ఒక పేరును, ఒక రూపాన్ని భగవంతుడు స్వీకరించాడంటే, అది కేవలం భక్తులపై కృప కురిపించడమే అవుతుంది. స్వయంగా నీటికి ఒక రంగు లేదు, ఒక ప్రత్యేక రూపమంటూ కూడ లేదు. ఏ పాత్రలో నీటిని పోశామో, ఆ పాత్ర యొక్క రంగు, ఆకారాన్ని నీరు పొందుతుంది.

చిహ్నాలు దైవిక విషయాన్ని వ్యక్తి యొక్క అవగాహన లోనికి తేవడానికి ప్రయత్నిస్తాయి. రూపంలేని స్థితి నుండి ఒక రూపానికి, మళ్ళీ వెనక్కు రూపరహిత స్థితికి చేర్చడానికి ఉపయోగపడతాయి. అసత్యం నుండి సత్యానికి, చీకటి నుండి వెలుగులోకి, మృత్యువు నుండి అమరత్వానికి దారి చూపుమన్నది ఉపనిషద్వాక్కు. ఆ దారి తెలిసినదాని నుండి తెలియని దానికి. ఆధ్యాత్మిక పురోగతి అంటే ఆరాధకునిని క్రమంగా ఆరాధించబడే దాని పోలికల వైపు మరలించడం. ఒకరి ఆలోచనలు, నమ్మకం, ప్రవీణత, పరిజ్ఞానం ఎలా ఉంటే వారు అలాగే అవుతారు. వ్యక్తి ఏ అవస్థలో ఉన్నప్పటికీ, అవగాహనలు దానితో భాగం పంచుకుంటూనే ఉంటాయి. అంటే, జాగ్రదావస్థలో స్థూలశరీరం నామరూపాలను గమనిస్తుంది. స్వప్నావస్థలో మనసు సృష్టించిన పలురూపాలు, పేర్లతో గడుపుతుంది. సుషుప్తిలో శరీరంతో మమేకమవడం అంటూ ఉండదు గనుక అవేవీ ఉండవు. భావాతీత స్థితి చేరినప్పుడు బ్రహ్మన్‌తో ఐక్యం కావడంతో, ఆత్మ తప్ప మరేదీ ఉండదు.

# కొయ్యమొద్దు

(శ్రీరమణజ్యోతి (నవంబర్, 2016)లో "బ్లాక్ ఆఫ్ ఉడ్' అన్న శీర్షికతో ప్రచురితమైన శ్రీ వి. కృత్తివాసన్ గారి వ్యాసం నుండి ఎన్నుకొనబడిన భాగాల స్వేచ్ఛానువాదం) - అనువాదం: శ్రీవత్సస

భగవాన్ రమణ (అప్పటి వెంకట్రామన్) సెప్టెంబర్, 1, 1896 సం॥లో తిరువణ్ణామలై వచ్చిన వెంటనే అరుణాచలేశ్వర ఆలయ గర్భగుడికి వెళ్ళి తాను వచ్చేశానని ప్రభువుకు నివేదించుకున్నట్లు నమోదు చేయబడివుంది. ఆ తరువాత ఆలయ ప్రాంగణం నుండి బయటకు వచ్చి తనతో తెచ్చుకున్న వస్తువులను అయ్యాక్కుళం చెరువులోకి విసిరేసి, ధోవతిని చించి ఒక ముక్కను కౌపీనంగా ధరించి తిరిగి ఆలయం వైపుకు నడిచాడు. క్షవరం చేయనా అని అడిగిన అతనితో ఆ పని కానిచ్చుకున్నాడు. మళ్ళీ బయలుదేరే టప్పుడు క్షురకర్మ తరువాత స్నానం చేయాలి కదా అని తోచినప్ప టికీ, ఈ ''కొయ్య మొద్దు'' (తన శరీరం)కు స్నానం చేసే భోగం కూడ ఎందుకు అనిపించిందట. ఆ క్షణంలో ఆ బాలయోగికి శాస్త్రాలలో సూక్ష్మంగా వర్ణింపబడిన ''సహజస్థితి''ని వెలిబుచ్చు తున్నానని తెలిసివుండకపోవచ్చు. అప్పటినుండి ఆయనకు తన శరీరం మెలకువ స్థితిలో వుండే ఒక కొయ్య మొద్దు - ఒక జడ పదార్థం - అన్న భావన సహజంగా మొదలైంది. తమ జీవితాంతం ఇదే మూలసూత్రంగా మహర్షి బోధనలు సాగాయి. ఏభైనాలుగు ఏళ్ళపాటు ఆ సహజనిష్ఠలోనే వుండి జ్ఞాని యొక్క అత్యున్నత స్థితి ఎలా ఉంటుందో ఈ ప్రపంచానికి ఎఱుకపరిచారు.

“నిర్వికల్ప సమాధిలో మనసు జాగృతమైనప్పటికి, ప్రకాశం చేత కప్పబడి ఉంటుంది. ఆ స్థితిని ఒక త్రాడుతో కట్టబడి నూతినీటిలో ముంచబడిన బకెట్‌తో పోల్చవచ్చు. ఎప్పుడో ఒకప్పుడు దాన్ని నీటినుండి లాగివేయవచ్చు. కాని సహజస్థితిలో మనసు నశించి ఆత్మలో లీనమైపోతుంది. సముద్రంలోనికి ప్రవహించిన నదిలాగ, వ్యక్తిత్వాన్ని కోల్పోతుంది. దాన్ని ఎప్పటికీ సముద్రం నుండి వేరు చేయలేము” అని భగవాన్ అన్నారు.

భగవాన్ రమణ పాతాళలింగ గుహలో చాలా రోజులు గడిపి నప్పుడు ఈ “కొయ్యమొద్దు” (తన శరీరాన్ని)ను చీమలు, కీటకాలు కుట్టి తింటుంటే కదలక నిశ్చలంగా ఉన్నారు. అలాగే కొన్ని సంవత్సరాల తరువాత మహర్షి కాలు పొరబాటున కందిరీగ గుంపును కదల్చినప్పుడు కూడ, అవి కాలును కుడుతుంటే, కదలక వాటిని ఎంతోసేపు కుట్టనిచ్చారు. కాలు వాచింది, లెక్కలేనని చిన్న ముళ్ళు అందులో ఉండిపోయాయి. కందిరీగలు ఎంతసేపటికి వాటిని తొక్కిన కాలిని తప్ప భగవాన్ యొక్క ఇతర శరీర భాగాలను తాకలేదు. ఆయన గురుమూర్తంలో ఉన్నప్పుడు కూడ చీమల బాధను శరీరధ్యాస లేకుండ ఓపిగ్గా ఓర్చుకున్నారు. దొంగలు ఒకసారి చింతకాయలను దొంగిలిస్తున్నప్పుడు భగవాన్ గమనించారని తమ రక్షణ కోసం దొంగలు భగవాన్ కళ్ళను పొడిచేయాలనుకున్నారు. ఆయన మాత్రం కంటిరెప్పలను కూడ కదల్చకుండ అలా ఉండిపోయారు. కాని ఒక దొంగ వారించడం వల్ల వాళ్ళు హాని కలిగించకుండ వెళ్ళిపోయారు. అలాగ మహర్షి

దివ్యమైన కళ్ళు మనకోసం రక్షింపబడ్డాయి. ఇలాంటి సంఘటనలు ఆయన జీవితకాలంలో ఎన్నో జరిగాయి. ఆఖరుకు అతి ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధి ఆయన శరీరాన్ని పూర్తిగా ధ్వంసం చేసింది. అలాంటి పరిస్థితుల్లో కూడ భగవాన్ చలించకుండ, "నొప్పి ఉంది కాని బాధపడేవారు ఎవరున్నారు?" అనేవారు.

"నేను ఈ శరీరాన్ని" అన్న భావనే "నేను" అన్న ఆలోచనకు మూలం. మనసును ప్రధానంగా ప్రభావితం చేసేది ఈ ఆలోచనే. జ్ఞానికి "నేను శరీరాన్ని" అన్న భావన మూడు అవస్థలు - మెలకువ, నిద్రావస్థ, సుషుప్తి (గాఢనిద్ర)లలో కూడ అసలు ఉండదు. అతను స్థిరంగా ఉన్న స్థితియే ఈ మూడు అవస్థలకు పునాది. సాధారణంగా అనుభవించే ఈ మూడు అవస్థలకు భిన్నంగా నాలుగవ స్థితిని 'తురీయావస్థ' అంటారు. అసలు నిజంగా ఉన్నది ఇది ఒక్కటే అని భగవాన్ చెబుతారు. మెలకువ, నిద్రావస్థ, సుషుప్తి అన్నవి కనిపిస్తూ, కనుమరుగవుతూ ఉంటాయి. వాటి వల్ల జ్ఞాని ప్రభావితం కాడు. మనసుతో మమేకమైన స్థితిలో ఇరుక్కున్న ఇతరులకు మాత్రం ప్రపంచంలో జ్ఞాని యొక్క ప్రవర్తన కలవరపరచి అవగాహనకు అతీతమైనదిగా ఉంటుంది.

భగవాన్ రమణుల సహజనిష్ఠను విశదీకరించే ప్రయత్నంలో స్వామి సిద్ధేశ్వరానంద స్వర్ణోత్సవ సంచికలో వివేక చూడామణి నుండి ఒక శ్లోకాన్ని జ్ఞప్తికి తెస్తారు:

లీనధీరపి జాగర్తి యో జాగ్రద్ధర్మ వివర్జితః ।

బోధోనిర్వాసనో యశ్య స జీవన్ముక్త ఈష్యతే ॥ (429)

ఈ సందర్భంలో ఆదిశంకరులు ''జీవన్ముక్తుడు ఎల్లప్పుడూ బ్రహ్మన్‌లో లీనమైన కారణంగా ప్రపంచ ధ్యాస కోల్పోయినట్లు అగపడవచ్చు. అయినప్పటికి, అతను మెలకువలోనే ఉన్నట్లు చురుకుగా ఉంటాడు'' అన్నారు. ఆశ్రమంలో సాయం సమయంలో వేదపారాయణం జరుగుతున్నప్పుడు భగవాన్‌ను గమనించినవారికి ఒక విషయం గుర్తుండవచ్చు. అప్పుడు భగవాన్ చూపులు ఎక్కడో అనంతంలోనికి చొచ్చుకుపోతున్నట్లు అనిపించేది. మహర్షి ఆ సమయంలో నిద్రిస్తున్నారని భావిస్తే అది పొరబాటే. పారాయణం ముగిసిన తరువాత అప్పుడప్పుడు ఆ చదివిన పిల్లల్లో నుంచి ఏ ఒక్కరినో పిలిచి, అతను చేసిన తప్పును మృదువుగా సరిదిద్దేవారు. వారికి తప్పు ఏదో తెలియడమే గాకుండ ఎవరు తప్పు చేశారన్న విషయం కూడ తెలియవచ్చేది. అంటే అంత చురుకుగావుండేవారన్న మాట. మరొక మాట. భగవాన్ అంత అంతర్గతంగా ఎంతో లీనమైన పరిస్థితుల్లో కూడ తమ చుట్టుప్రక్కల ఉన్నవారి అవసరాలు గ్రహించేవారు. భగవాన్ అరుణగిరిపై ఉన్న రోజుల్లో ఫ్రాంక్ హంఫ్రీస్ వారిని దర్శించుకున్న మొట్టమొదటి పాశ్చాత్యుడు. అతను ఒకసారి మహర్షి దర్శనానికి వచ్చిన సమయంలో బాగా ఆకలిగ ఉండినదని, భగవాన్ గాఢమైన ధ్యానంలో ఉన్నప్పటికి, తానువచ్చి కూర్చున్న వెంటనే తనకు లేత కొబ్బరి, కొబ్బరినీళ్ళను ఇమ్మని ఏర్పాటు చేశారట. ఎంతో ఆశ్చర్యపడిన హంఫ్రీస్ ''నాకు ఆహారం అవసరమని మహర్షికి ఎలా తెలిసిందో అంతు చిక్కలేదు'' అన్నాడు. జీవన్ముక్తుల

విషయం తెలియని హంఫ్రీస్, శరీరం నుండి అద్భుతమైన ప్రకాశం వెలువడుతున్న శవంలాగ భగవాన్ అగుపడ్డారని నమోదు చేశాడు.

భగవాన్ యొక్క నిగూఢ స్వభావాన్ని కావ్యకంఠ గణపతిముని తమ "శ్రీరమణగీత" 18వ అధ్యాయంలో "భగవాన్ ఇతరుల బాగోగుల కోసం ఎంతో శ్రద్ధ తీసుకుంటారు. కాని తమ శరీరానికి సంబంధించిన విషయం వచ్చేసరికి, ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు" అని వ్యాఖ్యానించారు. ఇక డా. కె. సుబ్రహ్మణియన్ గారు, "భగవాన్ రమణను మనం అర్థం చేసుకొనలేము. ఎందుకంటే మనసును ఉపయోగించి వ్యవహరించడం మనకు అలవాటు" ఆయన పట్ల ప్రేమ చూపగలమే, అది కూడ ఆయన అనుగ్రహం ఉన్నప్పుడే" అని అభిప్రాయపడ్డారు.

*　　*　　*

**ఈ కనిపించేదంతా మారేదే, అదృశ్యమయ్యేదే, యెప్పటికైనా పుట్టేదీ, దీనికంతటికి వెనుక మార్పులేని సత్యం ఒకటి ఉంది. మనసు ఈ సత్యాన్ని గట్టి స్ఫురణలో ఉంచి అనుభూతి పొందితే అప్పుడు యెవరైనా జీవితాన్ని ఒక మధురమైన ఆటలాగే సాగిస్తారు.**

**- మహర్షి**

## God is Everywhere, And Therefore, In You Too

Dr. K.Subrahmanian ( Talk 53A)

We all think that we love God. But if are honest, we will realize that we don't love God as much as we love things of this world – our family, name, fame, money etc. Our interest in God is occasional. We try to think of Him during meditation or japa, but our mind wanders within a few minutes. Bhagavan asks, we cry so much for our money, for our children, and so on but who is it that cries for God? Saints and sages cried for God and they did not want anything else. To the extent we think of God and to the extent it is intense, to that extent we get relief from our worries. If we are intensely aware of the fact that we don't love God the way we love the things of the world, there is hope. If a man is ignorant and if he realizes that he is ignorant, then he becomes wise. When we realize that we don't love God as we should, then a remarkable transformation starts happening in us. The moment we realize that we try to make use of God for the comforts of the world, then there is tremendous awareness. This awareness itself leads on to greater awareness. This attitude is possible only through the Grace of God. All the saints and sages have said, " I don't think of You; I am interested in this and that. Only You should save me from this mental attitude!" If that is the way the sages and saints have felt, how much more should we feel this way! To the extent we think of him, to that extent we get peace of mind.

There are occasions when we find it difficult to convince ourselves that there is a God – occasions when we are in very deep trouble. We start questioning, “Why is it that such things should happen to me, and not to other people, why is it that I should be singled out for all these problems?” and so on. Now there is no way we can give a satisfactory answer to this. On such occasions if we think, “Why should I worry, He knows what is good for me. There is nothing I can do, for what has happened has to happen.” The moment you have that feeling, then your burden gets lightened.

Sometimes when we see what is going on around us, we feel we must do something about it; we must save the society. We question God, what kind of world is this? So many atrocious things are happening.We say, even gods are not able to protect their own places of worship. You wonder on such occasions, whether there is a God. In Dakshineswar Kali temple, one day a thief entered and took away all the jewels of the Mother. Someone asked Sri Ramakrishna, “You say she is the Universal Mother, but her jewels were stolen. She could not look after Her own jewels! Do you think that she will be able to look after the whole world, including you and me?” He replied, “You people have put these jewels on the Mother; She did not ask for them. As far as She is concerned She is not bothered if She has the jewels or whether She has nothing. It is you who attach a lot of value to the jewels. What is more important to you is money, gold. When that is taken away, you feel that Kali has no power to look after Her jewels!”

We all know that God is everywhere. What it means is, God is everywhere and therefore he must be in me. But have we experienced this? Bhagavan keeps on saying that you are God. Shankara says, "*Chidananda-roopa shivoham shivoham.* I am Shiva himself." Is it an experience or is it just a repetition of what others have said? As far as we are concerned, we repeat *what* others have said, because at least for sometime it gives us satisfaction. But is it an experience? If everything is God, we won't have the kind of quarrels that we have. Because we don't experience this, we find differences of all sorts, high and low; we say 'my guru is better than his guru' and so on. Bhagavan says, based on his experience, 'The only reality is this: everything in this universe is God.'

Bhagavan has said that the spiritual Heart is on the right side, whereas, the physical heart is on the left side. This made some people ask him " If the self is everywhere, how can you say that the self is on the right side of the heart?" He would reply, "Because you think you are the body, some location with respect to the body has to be mentioned; that is why I say that the spiritual Heart is on the right." Similarly we hold the belief that the Self is within the body. Here we talk of the Self in terms of our body; inside and outside is with reference to our body. The moment we experience the Self, we will know that the body is in the Self; the body will go but the Self will continue to exist. For some people, this is extraordinarily difficult because they cannot get over body-consciousness.

